క్లుప్తంగా

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'



ఆడుదాం ఆంధ్ర టీషర్టులను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

నందికొట్కూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర పోటీలకు సంబంధించిన టీషర్టులు, టోపీలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అండగా నిలుస్తూ.. వారికి విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శోభారాణి, ఈఓఆర్డీ సంజన్న, మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడికి పల్లకీసేవ



మహానందిలో పల్లకీసేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పండితులు మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. పల్లకీలో కొలువైన స్వామి, అమ్మవార్లకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, హారతి పూజలు, అలంకార, ఉత్సవ పూజలు నిర్వహించారు. బలిహరణ పూజలు చేసిన అనంతరం ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల భక్తులు ఉత్సవంలో పాల్గొని స్వామివారి పల్లకీని మోస్తూ భక్తిని చాటుకున్నారు.

ఓంకారేశ్వరుడికి ప్రత్యేక పూజలు



నిజరూప అలంకారంలో ఓంకారేశ్వరుడు

మహానంది: బండిఆత్మకూరు మండలంలోని ఓంకారం ఆలయంలో వెలిసిన శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వర స్వామి వార్లకు సోమవారం ఉదయం విశేషంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామతాభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విశ్వనాథరెడ్డి, ఈఓ నాగప్రసాద్ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు చేపట్టారు.

కొనసాగుతున్న దీక్షలు

ఆత్మకూరు: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ నిరసన కార్యక్రమాన్ని సోమవారం కొనసాగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మంజుల, లక్ష్మీదేవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, రజాక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించి వారి సమ్మెను విరమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుమునుపు నూతన సంవత్సర వేడుకలను అంగన్‌వాడీ కార్యకర్తలు కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, ప్రియాంక, అరుణ, సురేంద్రస్వాములు తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు: అంగన్‌వాడీ వర్కర్లు సోమవారం కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం మండల కార్యదర్శి శివలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలపై పునరాలోచించాలన్నారు.

నంద్యాల కవికి సన్మానం

నంద్యాల(వ్యవసాయం): పట్టణానికి చెందిన కవి కొప్పుల ప్రసాద్‌కు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ తాను రచించిన సూర్యపు మనసులో చిగుర్లు పుస్తకావిష్కరణను పద్మశ్రీ కొలుకులూరి ఇనాక్ ఆవిష్కరించారని చెప్పారు. ఓలేటి పార్వతీశం, సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణారావు, వాసిరెడ్డి మల్లేశ్వరి పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

మహానంది: బండిఆత్మకూరు మండలంలోని ఆరు గ్రామాల్లో మంగళవారం ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నారాయణపురంలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ, సచివాలయం ప్రారంభిస్తారని చెప్పారు. చిన్నదేవలాపురంలో రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్లు ప్రారంభం, సంతజూటూరులో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. అలాగే పెద్ద దేవలాపురంలో ఆర్బీకే, హెల్త్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ, భోజనం గ్రామంలో హెల్త్ సెంటర్, పరమటూరులో సీసీ రోడ్లు ప్రారంభిస్తారని చెప్పారు.

నెరవేరనున్న దశాబ్దాల కల

- జూపాడుబంగ్లాలో నూతనంగా ఆరుపడకల ఆసుపత్రి నిర్మాణం
- పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధం
- ఇకపై పీహెచ్‌సీలోనే గర్భిణులకు ప్రసవాలు
- ప్రజలకు అందుబాటులో 24 గంటల వైద్యసేవలు



నూతనంగా నిర్మించిన ఆరుపడకల ప్రాథమిక వైద్య కేంద్రం



ప్రస్తుతం ఇరుకుగదిలో నిర్వహిస్తున్న జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం



జూపాడుబంగ్లా: మండల ప్రజల 38 ఏళ్ల కల సాకారం కానుంది. మండల కేంద్రంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా చేపట ఆరుపడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో మరో పక్షంలో ప్రారంభించనున్నారు. దీంతో మండల ప్రజలకు 24 గంటల వైద్యసేవలతో పాటు గర్భిణులకు స్థానిక ఆసుపత్రిలోనే కాన్పులు చేయనున్నారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

30 ఏళ్లుగా ఉపఖజానా భవనంలోనే ఆసుపత్రి

38 ఏళ్ల కాలంలో ఎంత మంది పాలకులు మారినా జూపాడుబంగ్లా మండల ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించలేదు. 1985లో మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవనంలో లేదు. ప్రస్తుతం పీహెచ్‌సీని 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇరుకైన ఉపఖజానా భవనంలో నిర్వహిస్తున్నారు. భవనం చాలా ఇరుకుగా ఉండటతో ఆసుపత్రికి ఇద్దరు రోగులు వచ్చినా వారిని ఆరుబయట పడుకోబెట్టి సెలెన్ ఎక్కించాల్సిన పరిస్థితి. అంతేకాదు సిబ్బంది కూర్చోవటానికి కూడా తగినంత స్థలం లేకపోవడంతో వైద్యులు, వైద్య సిబ్బంది ఇరుకైన భవనంలోనే నెట్టుకొస్తున్నారు. అంతేకాకుండా వసతులు లేకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రాత్రి వేళల్లో అత్యవసరమైతే వైద్యం చేయించుకోవాలన్నా, గర్భిణులు సుఖప్రసవం పొందాలన్నా 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న నందికొట్కూరు సీహెచ్‌సీ లేదా 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు పరుగులు తీయాల్సి వచ్చేది.

నూతన భవనానికి రూ.1.80 కోట్ల వ్యయం

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి పెద్ద పీటవేసిన సంగతి విదితమే. ఇందులో భాగంగా నాడు-నేడు పథకం కింద మండల కేంద్రం జూపాడుబంగ్లాలో రూ.1.80కోట్ల వ్యయంతో ఆరుపడకల ఆసుపత్రిని నిర్మించారు. పనులు పూర్తికావడంతో త్వరలో ప్రారంభించనున్నారు.

నూతన ఆసుపత్రిలో కాన్పుల గది

కొత్తగా నిర్మించిన ఆరుపడకల ఆసుపత్రిలో మహిళలకు కాన్పులు నిర్వహించేందుకుగాను ప్రత్యేకమైన వసతులతో గదిని నిర్మించారు. ఈ భవనంలో నిపుణులైన వైద్యులు, సిబ్బంది ప్రసవాలు నిర్వహించనున్నారు. అంతేకాకుండా విశాలమైన గదులతో సకల సౌకర్యాలతో ఆసుపత్రి రూపుదిద్దుకోవడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

24 గంటలు వైద్యం

త్వరలో అందుబాటులోకి రానున్న నూతన ఆసుపత్రితో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు 24 గంటల పాటు వైద్యసేవలు అందనున్నాయి. ప్రస్తుతం ఉదయం 8గంటలకు ప్రారంభమై రాత్రి 8గంటల వరకు మాత్రమే వైద్యసేవలు అందిస్తున్నారు. నూతన ఆసుపత్రి ప్రారంభమైతే మూడు షిఫ్టులతో 24గంటల పాటు వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్యసేవలు అందించనున్నారు. మెరుగైన ల్యాబ్‌తో 14రకాల పరీక్షలు ఉచితంగా ప్రజలకు చేయనున్నారు.

కొత్త భవనంలో కాన్పులు చేస్తాం



ఆరుపడకలతో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనం అందుబాటులోకి వస్తే ఆసుపత్రిలో మహిళలకు కాన్పులు చేస్తాం. రాత్రి వేళల్లో కూడా అత్యవసర చికిత్సలు అందిస్తాం. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా ఉన్నందున అధికంగా రోగులు వస్తే ఇబ్బంది కరంగా ఉంటుంది. నూతన భవనం అందుబాటులోకి వస్తే ప్రజలకు 24గంటల పాటు మెరుగైన వైద్యం అందించే వెసలుబాటు కలుగుతుంది.

– డాక్టర్ సభా, వైద్యురాలు

సుదూర ప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది



మా ఊరు పోతులపాడు మారుమూల పల్లె కావడంతో మహిళలు ప్రసవసమయంలో 108లో నందికొట్కూరు లేదా కర్నూలుకు వెళ్లాల్సివచ్చేది. జూపాడుబంగ్లా నూతన ఆసుపత్రిలో సుఖప్రసవాలు నిర్వహిస్తే మహిళలకు ప్రసవవేదన నుంచి విముక్తి కలుగుతుంది. ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన బాధ తప్పుతుంది.

– నిర్మలమ్మ, సర్పంచ్, పోతులపాడు

వైద్య కష్టాలు తప్పుతాయి



మాది పి.లింగాపురం గ్రామం. మారుమూల పల్లె కావడంతో రాత్రి వేళల్లో గ్రామస్తులకు ఎవరికైనా కాలునొచ్చినా, కడుపునొచ్చినా వెంటనే నందికొట్కూరు లేదా కర్నూలుకు తరలించాల్సిన పరిస్థితి. జూపాడుబంగ్లాలో నూతన ఆసుపత్రి ప్రారంభిస్తే మెరుగైన వైద్యం ప్రజలకు అందుబాటులోకి రానుండడం సంతోషంగా ఉంది. రాత్రి వేళల్లో వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తే ప్రజలకు వైద్యం కష్టాలు తప్పుతాయి.

– నాగార్జునరెడ్డి, సర్పంచ్, పి.లింగాపురం

భక్తులకు అయోధ్య అక్షితలు



పగిడ్యాలలో ఇంటింటికి తిరిగి శ్రీరాముని అక్షితలను అందజేస్తున్న భక్తులు



మండ్లెంలో సీతారాముల చిత్రపటాలు, అక్షితలను ఊరేగిస్తున్న భక్తులు

నందికొట్కూరు: పట్టణంలోని భక్తుల ఇంటింటికీ వెళ్లి అయోధ్యరామ మందిరం నుంచి తెచ్చిన అక్షితలను అయోధ్య కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు సోమవారం పంపిణీ చేశారు. అయోధ్య రామ మందిరంలో పూజలు చేసి తెచ్చిన అక్షితలను రామాలయంలో ఉంచి 15 రోజులు ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు హిందువుల ఇంటికి వెళ్లి జైశ్రీరామ అంటూ నినాదాలు చేస్తూ అక్షితలు అందజేశారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

పగిడ్యాల/జూపాడుబంగ్లా: అయోధ్య రామ మందిరం నుంచి పంపిన శ్రీరాముడి అక్షితలను, రాముడి చిత్రపటాలను సోమవారం భక్తులు నెహ్రూనగర్, పగిడ్యాల గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామంలో ప్రత్యేక వాహనంలో సీతారాముల చిత్రపటాలతో పాటు అక్షితలు ఉంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి అక్షితలు పంపిణీ చేశారు. భక్తులు మాట్లాడుతూ ఈ నెల 20న అయోధ్యలో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న నేపథ్యంలో గ్రామ గ్రామానికి రాముని అక్షితలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

అయోధ్య అక్షితల వితరణ

కొత్తపల్లి: మండలంలోని ఎర్రమఠం గ్రామంలో సోమవారం బహుళ పంచమి రోజున సమరసత సేవా ఫౌండేషన్ నంద్యాల సబ్‌డివిజన్ కన్వీనర్ హనుమంత రెడ్డి, ధర్మ ప్రచారక్ రాజేష్‌ల ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రాముల వారి అక్షితల వితరణ కార్యక్రమం జరిగింది. గ్రామంలో అయోధ్య అక్షితలను ఊరేగింపుగా చేసి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యులు లక్ష్మన్న, మహేశ్వరయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

నేడు వాడాలలో పొట్టేళ్ల పోటీలు

పాములపాడు: మండలంలోని వాడాల గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం పొట్టేళ్ల పందెం నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఎం సంఘం పెద్దలు తెలిపారు. పోటీలో పాల్గొనదలిచిన వారు ప్రవేశ రుసుము రూ.300 చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.15,000, రెండో బహుమతి రూ.10,000, మూడో బహుమతి రూ. 5,000 నాల్గో బహుమతి రూ.3,000 చొప్పున అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు 8978036038, 9553251661, 6302945955 నంబర్లను సంప్రదించాలన్నారు.

61 నూతన పింఛన్ల మంజూరు

మిడుతూరు: మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో అర్హులైన 22 మంది వితంతువులకు, 28 మంది వృద్ధులకు, 11 మంది దివ్యాంగులకు మొత్తం 61 మందికి నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ జీఎస్ఎస్‌రెడ్డి తెలిపారు. జనవరి నెల నుంచి రూ. 2,750 పింఛన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ.3,000లకు పెంచిందని చెప్పారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల(న్యూటౌన్): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకన్న కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయమైన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సమ్మె చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. శివ బాలకృష్ణ, శ్రీనివాసులు, రంజిత్,ప్రతాప్, శివరాముడు, మస్తాన్, కుళాయి స్వామి, సంజీవ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం కార్యదర్శి రమేష్‌కుమార్, పట్టణ కార్యదర్శి పుల్లానరసింహులుతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీపీఐ కార్యదర్శి రంగనాయుడు, బాబాఫకృద్దీన్, ప్రసాద్, సుంకన్న, ధనుంజయుడు, నాగరాముడు శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఎం.శంకర్, రఫీ, చౌడప్ప తదితరులు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



శిల్పాకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ సుబ్రహ్మణ్యం, అధికారులు

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీశైలం నియోజకవర్గంలోని ఆయా మండలాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకుని శిల్పాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు మండలం మహిళా సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. ఎమ్మెల్యేకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సీపీఎం, సీపీఐ కార్యాలయాల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కన్వీనర్ శిల్పా భువనేశ్వరరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు రషీద్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుపంరెడ్డి, పార్టీ వెలుగోడు మండల అధ్యక్షులు అంబాలప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, బండి ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, మహానంది మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు



మల్లన్న దర్శనార్థం వస్తున్న ఎస్సీ నేషనల్ కమిషన్ మెంబర్

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్లను సోమవారం రాత్రి షెడ్యూల్డ్ క్యాస్ట్ నేషనల్ కమిషన్ మెంబర్ సుభాష్ రామ్‌నాథ్ పార్థి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ప్రధానాలయ రాజగోపురం వద్ద చేరుకున్న ఆయనకు దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం వీరు స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చక వేదపండితులు ఆశీర్వచనాలు పలుకగా, అధికారులు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.

టీషర్టులు, టోపీల ఆవిష్కరణ



ఆడుదాం ఆంధ్ర టీ షర్టులు, టోపీలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మిడుతూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడాకారుల టీ షర్టులు, టోపీలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు. మండలానికి 1596 టీ షర్టులు, టోపీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ , జెడ్పీటీసీ పర్వత యుగంధర్ రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసిన నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎస్ఎస్‌రెడ్డి, ఈఓఆర్డీ ఫకృద్దీన్, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాష్‌బాబుకు రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జీఎస్ఎస్‌రెడ్డికి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఆత్మకూరు: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం యథావిధిగా సాగింది. ఈ సందర్భంగ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, పట్టణకార్యదర్శి రజాక్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వ పరిష్కరించాలని, వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుమునుపు మున్సిపల్ కార్మికులు కేక్‌కట్ చేసి నూతన సంవత్సరం సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో తిమ్మయ్య, నాగన్న, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పునరంకితం కావాలి



మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నందికొట్కూరు: నూతన సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితం కావాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్దకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు చేరుకొని చైర్మన్‌కు పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్‌తో కేక్ కట్ చేయించారు. అదే విధంగా పోలీసు స్టేషన్‌తో పాటు ఆయా కార్యాలయాలలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు ఘనంగా అధికారులు, ఉద్యోగులు జరుపుకున్నారు.

చిన్న సుబ్బయ్య సేవలు మరువలేనివి



చిన్న సుబ్బయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు: నందికొట్కూరు, ఆత్మకూరు ప్రాంతానికి సీపీఎం నాయకులు చిన్నసుబ్బయ్య చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్, నాగేంద్రుడు, రామేశ్వర రావు , ఏసురత్నం, రణధీర్ అన్నారు. పట్టణంలోని ధనుంజయ మీటింగ్‌హాల్‌లో సోమవారం చిన్న సుబ్బయ్య వర్ధంతి సభను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతంలో సీపీఎం పార్టీకి బీజం వేసి, ఆ పార్టీని బలోపేతం చేసి ఉమ్మడి తాలుకాలో ప్రజాసమస్యలను, రైతాంగ సమస్యలను పరిష్కరించిన గొప్ప ఉద్యమకారుడని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహనాయక్, రజాక్, సంజీవరాయుడు, వెంకటేశ్వరరావు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా నూతన సంవత్సర సంబరాలు



బ్రాహ్మణకొట్కూరులో నూతన సంవత్సర ప్రార్థనలో పాల్గొన్న ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి



కొత్తపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ , ఎంపీడీఓ



పగిడ్యాలలో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పాములపాడు ఎస్ఐ అశోక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్, పీకే ప్రాగటూరు, పాత, కొత్త ముచ్చుమర్రి, వీరాపురం, అర్లపాడు, కొత్త ఎల్లాల, పడమర వనుములపాడు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, బీరవోలు, కొత్త పాలమర్రి, లక్ష్మాపురం, తూర్పు, పడమర ప్రాతకోట, ఎం,ఎస్. ఘణపురం రైతుపల్లె తదితర గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచి క్రైస్తవులు చర్చిలలో ఏడాది పాటు ఆయురారోగ్యాలు ఇచ్చి కాపాడిన యేసుక్రీస్తుకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం , ఎంపీడీఓ కార్యాయాలు, గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వ అధికారులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మండ్ల మల్లే శ్వరి అధ్యక్షతన న్యూ ఇయర్ వేడుకలను ఎంపీడీఓ వెంకటరమణ చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య పాల్గొని అధికారులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం కేక్‌ను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ నాగరాజరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, సమతయశోదర, వీరన్నయాదవ్, కోట్ల వెంకటేష్, ఇషాంబాషా తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు/జూపాడుబంగ్లా: 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సోమవారం ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కేకులు కట్ చేసి, స్వీట్లు తినిపించుకుంటూ ఆనంద డోలికల్లో తేలియాడారు. పాములపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రత్నరాధిక సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేశారు. ఎస్ఐ అశోక్ అర్ధరాత్రి దాటిన తరువాత గస్తీ నిర్వహించారు. మండల కేంద్రం బస్టాండ్ సెంటరులో వైఎస్ఆర్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌తో కలిసి కేక్‌కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కొత్తపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత, ఎంపీడీఓ మేరీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, కేక్ కట చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డికి ఎంపీడీఓ శోభారాణి, పంచాయతీ కార్యదర్శులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబుకు వీఆర్వోలు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి పాల్గొని ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు దానమయ్య తదితరులు పాల్గొన్నారు.